# మామిడి గుత్తి

మట్టి అరుగుల యిల్లు—పైన తాటాకు కప్పును—తడికతలుపు తోసుకుని లోనికివచ్చాడు ఉస్సురంటూ బుడబుక్కల తారయ్య. చేతిలో ఢమరకం—సంచీ—పైన వేసుకున్న కోటూ నెత్తికి చుట్టిన తలపాగా అన్నీ తీశాడు. చిరాకుగానే ఉన్నాడు మనిషి. ఆవేళ సంపాదన పాత చొక్కాలూ అవీ అన్నీ నేలమీద వదిలాడు. రెండడుగుల్లో వంటకని ఏర్పాటు చేసుకొన్న—ఆ పాకలోని ఓ మూల—అటు చూశాడు. కేకిని కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయ్ పొగకి. ఆ పుల్లా—పీచూ పొయ్యిలో పొగనే తెప్పిస్తున్నాయ్. వాట్లతో కేకిని అవస్థపడుతూంది. తారయ్య ఇల్లా అంటూన్నాడు.

"ఏం! తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళనీ—అంత యిదా—కేకినీ—నీకే చెప్పేది దేనికైనా పట్టూవిడుపూ ఉండాల. అనుకున్నావ్. అవలేదు. అవకపోతే అంతేనా. ఇంతగా నేనీ పెద్దతనంలో చస్తూన్నానే. అంతా నీకోసమేకదె తల్లి! పాపం నరిసిగాడు ఎంత నీకోసం పడిగాడ్పులు పడి, నిన్ను మెప్పించడానికి ఎంత ఇదిచేసిచస్తున్నాడు. హాయిగా వాణ్ణి పెళ్ళాడి సుఖపడరాదూ". అంటూ చతికిలబడ్డాడు.

కేకిని మాట్లాడలేదు. తండ్రి తనని పెంచాడు. పెద్దజేశాడు. గారాబంగా చూశాడు. తను పెళ్ళిచేసుకోకుండా ఉంటే అతనికి బాధే! పాపం! అయితే తానుమాత్రం ఏంచెసింది? అంతావిధి. ఇంతలో ఇంత అఘాతం వస్తుందనుకుందా! సీతయ్య తనను నెత్తిమీద పెట్టుకుని చూచేవాడే! తనకోసం ఎంత తహాతహా! తనకీ సీతయ్య అంటే ఎంతమనసు! పైగా గూడెంమొత్తంమీద సీతయ్యతో ఎవరైనా పోటీ చెయ్యగలిగేవారా! ఎంత ధోరణి...ఎంత రాగము... ఎటువంటికమ్మని ఉచ్చారణ...ఇన్నీ ఉంటూ ఎంతవేగం...పోయిన సంవత్సరం పండగల్లో అబ్బా...మరుపురాని ఆ ఘట్టం. గూడెంగూడెం అంతా ఉత్సవం చేసుకొన్నారు. అప్పుడు ఏలేటి జమీందారు గార్ని, లంకల దొరగార్ని, పెదగాడ వీరయ్యగార్ని ఎంతోమంది మోతుబరులను పిలిచారు.

తల్లి పూజ అయ్యాక - విందులో ఇచ్చిన పానకాలూ అవీ అయ్యాక గూడెంలో ఉన్న ఒక్కొక్కరూ, ఆ దొరలను పొగిడి, స్తుతించి- మెప్పించి భక్షీలు అడగాలి. మరప్పుడు అంతమందిలో ఆడజనం, పిల్లా పెద్దా అంతమందిలో, మరి నరిసిగాడు, దొంకడు అబద్దయ్య-ఎందరు గళ మెత్తిపాడారు గారూ! భావ దొర్లించారు గారూ! ఏం లాభం. ఐదూ, పదే సంపాదన. మరి సీతయ్య వరుసక్రమంగా ఏలేటి జమీందార్ని, లంకలదొరగార్ని, పెదగాడవీరయ్యగార్ని-గొప్పగా స్తుతిస్తూ, దీర్ఘంగా,

ఆ. నరసింహం

శ్రావ్యంగా, మళ్ళీ వేగంగా ఆలపిస్తూ- ఇంద్ర, చంద్ర, ఘనకీర్తిసాంద్రా-అంటూ దంచేసి వదిలేస్తే, ముగ్గురూ, మూడుపదులు గల్గిన ముప్పయిరూపాయి లిచ్చివారా!—సీతయెక్కడ—నరసిగాడెక్కడ. నాగలోకం-నక్క!

కేకిని ఇంకా ఇలాగే ఆలోచించుకుంటోంది. ఆరాత్రి అబ్బ! మామిడిగున్నల నీడల్లో-చందమామ చలువలో-ఊరంతా దూరాన్ని సాహెబు బుర్రకథంటే వెళ్లేరా. ఎవ్వరూ లేరు. ఎల్లాగొచ్చేసిందో, అంత కథలోంచి. వచ్చి లేపి-తడిక చప్పుడు కాకుండా, అడుగుల చప్పుడుకాకుండా, అక్కడ చెఱువుదగ్గిఱ, మామిడిగున్నల్లో-ఎంతప్రేమగా మాట్లాడినాడు.

'కేకినీ నీకెందుకే మాఅయ్యతోటి ఒప్పందము చెప్పి-నీచేతులకు గాజులు తొడుగుతానే. మారాజు లందరికీ నేనంటే మోజు. 'మా కేకినీని కట్టుకుంటాను తండ్రులూ' అనీ ఆలాపన పాడేనంటే-కోకలు, రయికలు, డబ్బూదస్కం, జరీకండువా, సన్నంచు పంచెలు ఏదిబడితే అదే యిత్తారే. కేకినీ! మీయమ్మతోడు. చందమామతోడు. యీమామిడి గుత్తులతోడు. నువ్వు నాదానివే" అంటూ అబ్బ ఎన్ని చెప్పిండు. ఇంతలో ఇంత అఘాతమా!

అప్పుడే యీ నరిసిగాడు కనిపెట్టి పడి ఏడ్చేవాడు. ఏమీ చేతకానోడు. గళంలేదు. బాసరాదు......

అబ్బా ఆయే- ఉదయం ఇంకా పది కాలేదు. లేత ఎండ ఉంది. దిగుడు బావిలో రయిక లేకండా తానాలాడుతూంటే, వెనకపాటునవచ్చి, బావిమెట్లమీదనుంచె 'కేకినీ' అన్నాడు: తిరిగిచూస్తే, ఆ తలపాగా - ఆఢమరకం - ఆ వేషం - సీతయ్య ఎంతఅందగాడు. అయితే రయిక లేదు. సిగ్గనిపించింది.

"ఇదిగో కేకినీ పెకిరా. ఆపక్క తిరిగుంటాలే. ఇదిగో మా లచ్చిమిలాంటితల్లి నాపాటకు బహుమానం యిచ్చింది- చూడూ."

అబ్బ ఎంత చక్కటి రయిక. అసలు చిరగలేదు. పైగా చేతులకు చక్కటి దమ్మిడీలంత గాజు చక్రాలు కుట్టి ఉన్నాయి!

బండమీద కూకుంటే తనకు తొడుక్కోడానికే యిదయితే తనే వెనకనుంచి చెయ్యి తొడిగిండు. ఎంత యిదైపోయింది.
ఎంత విఘాతం! ఆ సీతయ్య యిప్పుడు లేదు. పెద్దజెలు ఏసేసినారు. ఉళ్ళో తగాదాలోస్తే నరిసిగాడిదే పెత్తనం అని తెలిసి- "ఏపవలేని గాడిదా ఇంత అన్యాయా" అని చెప్పి బుఱ్ఱ పగలేసినాడు సీతయ్య. పెద్దశిక్ష ఏసేసినారు సీతయ్యకి. ఎప్పుడో, ఎప్పుడో ఇంకా చాలా రోజులు ఉండిపోవాయి. తండ్రి తనెవర్ని కాదనుకుందో ఆమనువే తెచ్చాడు.

ఏడుస్తోంది కేకిని.

తారయ్య ఇక ఉండబట్టలేక పోయాడు:

"నీ ఖర్మ- నరిసిగాడేం తక్కవోడు కాదు- ఇష్టపడి చెసుకొంటా వనుకున్నా- అయినా వాడూ నేనూ ఒప్పందానికి

(48-వ పేజీ చూడండి)

# ★ మనిషిలో మనిషి ★

యుందని నాతో ఎప్పుడూ చెప్పావు కాదేం?"

[ఆమె వెనక్కి వచ్చిన రఘు ఆమె పీఠ మీద ఒక్కటి వేస్తాడు. సరళ కెవ్వున కేక పెట్టినంతపని చేస్తుంది. రఘు టేబుల్ క్లాత్ ఎత్తి చూస్తాడు—]

గురవా: "పెళ్ళిఅయిందా? [సరళ తల వూపుతుంది] ఓరేయ్ బాబీ విన్నావట్రా విన్నావట్రా-కొంప మునిగింది. నీ పెళ్ళాని కిదివరకే పెళ్ళియిందటరా!"

రఘు: "అవునూ."

గురువా: "నీకు తెలుసా ఈ సంగతి? ఐతే నిన్నటినుంచీ నాతో నాటక మాడుతున్నారన్నమాట! నన్నాడిస్తున్నారన్న మాట! (సరళతో) అవునా?"

సరళ: "అవును భద్రయ్యగారూ! అసలు నేనూ బాబీ పెళ్ళిచేసుకుందామని కూడా అనుకోలేదు."

గురవా: "ఏమిటో మీ గొడవంతా ఓ గంద్రగోళంగా వుంది. పోన్లేగాని-నీతో చెప్పడం మరిచిపోయారా బాబీ. మా అత్తయ్య మళ్ళి వచ్చింది రాత్రి. భలే చిత్రం జరిగిందిలే. అసలది లేచిపోలేదురా. దాని చీటీ చూసుకుని అనవసరంగా నేనే..."

రఘు: (స్టేజిమధ్యకు వనూ మనిషి లెచ్చి పోయి) వండరీ ఫుల్! వండర్ ఫుల్! చిత్రం చిత్రం మహాచిత్రం! కదూ? నీ భార్య లేచిపోయింది...కాని లేచిపోలేదు!

[అంతా భయావిష్టులై అతనివరకే తేరి పార జూస్తూంటారు—]

నిన్ను వదిలి పెట్టి వెళ్ళిపోతున్నానని చీటీముక్క రాసిపోతుంది - అంతలో నే తిరిగి వొస్తుంది.

అంతా నాటకం! నాటకమే! అచ్చం నాటకంలోలాగే!— ఈ నాటకాలంటే నాకు వొళ్ళు మండిపోతోంది. అంతా అబద్ధాలు—కల్లబొల్లి కథలు! వాటితో నాకేం పని లేదు. చెప్తున్నాను—అర్థమైందా? నాకూ వాటికీ ఏ సంబంధం లేదు! ఇహనైనా ముగించండి ఈ బూటక నాటకం! దింపండి తెర! [కుడిపక్క సైడ్ వింగ్ లోకి చూసి—] కర్టెన్!

శేఖర్: (గబగబా ఫుట్ లైట్స్ దగ్గరకు వెళ్ళి (ప్రేక్షకులతో) అయ్యా! క్షమించాలి—ఇవ్వాళ మా రఘుపతికి కాస్త—

రఘు: నీ ఉపన్యాసం ఏం అక్కర్లేదు లేవోయ్! నీ ఉపన్యాసం ఏం అక్కర్లేదు లేవోయ్! (బిగ్గరగా) కర్టెన్!

[అంతర్యవనిక జారుతుంది. శేఖర్ దానికి అవతల వుంటాడు]

అది కావాల్సింది — తెర! తెరలోపల భాగోతం వాళ్ళకెందుకు!?

[వెళ్ళి స్టూలుమీద కూర్చుంటాడు. సరళ, గురవాచారి లేస్తారు. శేఖర్ విహ్వలంగా వెనక్కి చూసి తాను తెరకి ఇవతల వున్నానని గ్రహించి దోవకోసం అటూ యిటూ చూసి చివరికి అంతర్యవనిక ఎత్తి దానికింద నుంచి దూరి రంగస్థలంలోకి పోతాడు].

(ఇంకా వుంది)




## మామిడిగుత్తి

(20 వ పేజీ తరువాయి)

వచ్చేకాం- రేపు పౌర్ణమివెళ్ళిన పంచమికి ముహూర్తం. సిగండయ్య ఖాయంచేశాడు" అన్నాడు.

శేకిని ఇకేమీ మాట్లాడలేదు.

పౌర్ణమి వెళ్ళింది. దిగుడుబావి, మామిడి తోపు, ఊరుమధ్య ఆటస్థలం, దూరాన్ని బుఱ్ఱకథ అన్నీ ఏదుపు తెప్పిస్తున్నాయ్ శేకినికి. ఓరోజున నర్సిగాడు తాంబూలం, వక్కలు, సున్నంఉన్న భరిణి తెచ్చి, దిగుడి బావి దగ్గిర అన్నీ శేకిని ముందు పెట్టాడు.

"తేసుకో. రెండు రోజుల్లో మనమనువు. ఆపైన నాచేతే ఏయింపిస్తావ్"

అన్నాడు.

శేకిని లేచి వెళ్ళిపోతోంది. నరిసిగాడు చెయ్యటుకులాగి దగ్గిరకు తీసుకొన్నాడు. శేకిని పలక లేదు.

తారయ్య వెతుక్కుంటూవచ్చి,

"ఇంకేం బాగానే ఉంది జోడీ, రెండు

"రోజాలాగుంది" అంటూ కూతుర్ని కేకలేసి పట్టు చూసి లాక్కుపోయాడు.

పెళ్లయింది—సరిగ్గా అదేరాత్రికి ఆ ఉదయాన విడుదలై పట్నంనుండి—చావుదప్పి కన్నులొట్టపోయి—'నాకేకినికి, నాకేకినికి' అంటూ జైల్లోగడించిన డబ్బుల్తో అవీయివీ కొనుక్కొని వచ్చేశాడు సీతయ్య. పాపం డస్సిపోయి వడపీనుగులా ఉన్నాడు.

అంతదూరంలో వెన్నెలలో నర్సిగాడు కేకినీని దగ్గరగా కూచోబెట్టుకొని, పాగాను పీలుస్తున్నాడు. సీతయ్య చూస్తూన్నాడు... కేకిని తలని నర్సిగాడు తన ఒళ్లో పెట్టుకుని ముంగురులు రాస్తున్నాడు... సీతయ్యలే చూస్తూన్నాడు...కేకిని ఆలింగనంలో అంతకుముందే నర్సిగాడు తన చేతిలో ఉంచిన మామిడపు తిని నేలనుజారవిడచింది. అదిచూస్తూ సీతయ్య కొయ్యబారిపోయాడు. అతనిలో ఏడుపూ, నవ్వూ, కోపం, శాంతం, వేగమూ, మాంద్యమూ ఏమీ లేవు. ★

## కుక్క బుద్ధి

"లోపలికి రావోయ్" అని సుబ్బారావు తన స్నేహితుణ్ణి ఆహ్వానించాడు.

"నాకేసేచూస్తోంది నీ కుక్క. ఏం చెయ్యదు గదా కొత్త వాళ్లని?" అడిగాడు స్నేహితుడు.

"ఏం చేస్తుందో చూద్దామనే నిన్ను పిలుస్తున్నాను. ఇవ్వాళే కొన్నాన్లే దీన్ని," అన్నాడు సుబ్బారావు.

* * *

## ఏంతెలివి?

సుబ్బారావు:—మా అబ్బాయి భాగారాలు నేర్చుకున్నప్పటినుంచీ మనుషుల్ని లెక్కపెట్టటానికి కొత్త పద్ధతి కనిపెట్టాడు.

రామ్మూర్తి:—ఏమిటది?

సుబ్బారావు:—ముందు కాళ్లన్నీ లెక్కపెట్టి తరవాత రెండు పెట్టి భాగిస్తున్నాడు.

* * *

## అపరాజితుడు

ఊరంతా మునిగిపోయింది. పొలాలన్నీ మునిగిపోయి మహాసముద్రంలా తయారైంది. రామయ్య అనే రైతు చాల వరకు మునిగిపోయిన తన ఇంటి నడికొప్పున కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నాడు. ఇంతలో ఇంకో రైతు పడవలో ఆ వేపు వచ్చాడు.

"ఏమయ్యోవ్ రామయ్యా"

"ఏమిటివిశేషాలుకిష్టయ్యా?"

"పాపం నీ గొడ్లన్నీ కొట్టుకుపోయినట్లున్నాయే."

"గేదెలు బాగా ఈదగలవుగా."

"నీ పొలాలు మునిగిపోయాయిగదా."

